# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 63 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మే | ఆదివారం | 1-6 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## నారీ శక్తి చిహ్నం సిందూర్

**పహల్గాం ఉగ్రదాడికి ధీటుగా జవాబిచ్చాం**

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ

**భోపాల్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని

-మిగతా 2 లో







## అత్యాధునిక సదుపాయాలతో గోశాలలు

**రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ**



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ-పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు

-మిగతా 2 లో



## మరోసారి కరోనా కలకలం.

- దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు
- ఏడు మరణాలు నమోదు

**న్యూఢిల్లీ,** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రల్లోనే

-మిగతా 2 లో



## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మ స్థైర్యం దెబ్బతీస్తున్న సీఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా

-మిగతా 2 లో

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
- రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్

-మిగతా 2 లో




## 10న భారత్ బంద్‌కు పిలుపు

- మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల
- మావోయిస్టులపై వేట.. నంబాల ఎన్‌కౌంటర్

**రాయ్‌పూర్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టబెడుతున్నాయి.

-మిగతా 2 లో

## తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం

- దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డల సేవలు
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మా విధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కేటీఆర్



**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా..

-మిగతా 2 లో

## కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

- కేసీఆర్‌కు జాగృతి, బీఆర్‌ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఏపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్‌ఎస్ రెండు

-మిగతా 2 లో




## మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా థాయ్‌లాండ్ సుందరి

**సుచాత ఓపల్ చువాంగ్‌శ్రీ**

**హైదరాబాద్** హైదరాబాద్ వేదికగా జరిగిన 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా థాయ్‌లాండ్ సుందరి సుచాత ఓపల్ చువాంగ్ శ్రీ నిలిచింది. న్యాయ నిర్ణేతలు అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో సమాధానం ఇచ్చి మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎగరేసుకొని పోయింది. ఇథియోపియా సుందరి హస్సెట్ డెరెజేను వెనక్కి నెట్టి విజేతగా నిలిచింది. గత మిస్‌వరల్డ్ చెక్ రిపబ్లిక్‌కు

-మిగతా 2 లో

## మరోసారి కరోనా కలకలం.

(మొదటి పేజి తరువాయి)

ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

## 10న భారత్ బంద్‌కు పిలుపు

(మొదటి పేజి తరువాయి)

ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు- పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లూ వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు- పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు- రివార్డు ఉందని తెలిపారు.

### మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా

## థాయ్‌లాండ్ సుందరి

(మొదటి పేజి తరువాయి)

చెందిన క్రిస్టినా పిస్కోవా కిరీటాన్ని అలంకరించింది. విజేతను ప్రకటించగానే సుచాత భావోద్వేగానికి గురైంది. రన్నరప్ మిస్ ఇథియోపియా హాసెట్ డెరెజె, రెండో రన్నరప్.. మిస్ పోలాండ్ మజా క్లాజ్డా, మూడో రన్నరప్.. మిస్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్ నిలిచింది. 72వ మిస్ వరల్డ్ ఫైనల్ పోటీలు హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. 108 దేశాల అందాల భామలు పోటీల్లో పాల్గొన్నారు. మిస్ వలర్డ్ అమెరికాస్ అండ్ కరేబియన్ టాప్-1లో మార్టినిక్ నిలిచింది. ఆఫ్రికా కాంటినెంట్ నుంచి టాప్-1లో ఇథియోపియా, యూరప్ కాంటినెంట్ నుంచి టాప్-1లో పోలెండ్, ఏషియా అండ్ ఓషియానా నుంచి టాప్-1లో థాయిలాండ్ నిలిచింది. మిస్ ఇండియా నందిని గుప్తా టాప్-8లో చోటు దక్కించుకోలేకపోయింది. పోటీలకు న్యాయనిర్ణేతలుగా మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, నటుడు సోనూ సూద్, హీరో రానా దగ్గుబాటి, తెలంగాణ ఐఎఎస్ అధికారి జయేశ్ రంజన్, మాజీ మిస్ వరల్డ్ మనూషి చిల్లర్, సినీనటి నమ్రత శిరోద్కర్, డోనా వ్యవహరించగా.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ప్రముఖ సినీ నటుడు చిరంజీవి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

## తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు.

# నారీశక్తికి చిహ్నం సిందూర్

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.

భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇందౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ. 483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ. 300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ. 7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# అత్యాధునిక సదుపాయాలతో గోశాలలు

(మొదటి పేజి తరువాయి)

ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

(మొదటి పేజి తరువాయి)

ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు.

కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఆర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ- లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పోయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపోందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# కేసీఆర్ మీద ఈగవాలినా ఊరుక

(మొదటి పేజి తరువాయి)

కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళు లర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది.

## 2025 జూన్ 1, ఆదివారం తెలుగు పంచాంగం




మాసం - పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి
షష్ఠి: మే 31, రాత్రి 8:15 నుండి జూన్ 1, సాయంత్రం 7:59 వరకు
సప్తమి: జూన్ 1, సాయంత్రం 7:59 నుండి జూన్ 2, రాత్రి 8:35 వరకు
నక్షత్రం
ఆశ్లేష: మే 31, రాత్రి 9:07 నుండి జూన్ 1, రాత్రి 9:36 వరకు
మఘ: జూన్ 1, రాత్రి 9:36 నుండి జూన్ 2, రాత్రి 10:55 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:43
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: ఉదయం 9:41
చంద్రాస్తమయం: రాత్రి 11:07
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:08 నుండి 4:56 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:48 నుండి 12:39 వరకు
అమృతకాలం: సాయంత్రం 7:58 నుండి రాత్రి 9:36 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: సాయంత్రం 5:06 నుండి 6:43 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:14 నుండి 1:51 వరకు
గులిక కాలం: మధ్యాహ్నం 3:28 నుండి సాయంత్రం 5:06 వరకు
వర్జ్యం: ఉదయం 10:16 నుండి 11:57 వరకు

## ఎంపీ నిధులతో ప్రారంభించిన కార్యక్రమంలో మాజీ మేయర్ల పాత్ర ఏంటి?

-అధికారిక కార్యక్రమాల్లో వేదికపై మాజీలను పిలిచినమున్సిపల్ కమిషనర్ పైచర్యలు తీసుకోవాలి
-బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న కమిషనర్ బిసిపిఐ



**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ నగరంలో ఎంపీ బండి సంజయ్ నిధులతో మున్సిపల్ కార్యాలయంలో డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ అధికారిక కార్యక్రమంలో వేదిక పై బిజెపి పార్టీకి చెందిన మాజీ మేయర్ సునీల్ రావు, డి.శంకర్ కొంతమంది మాజీ కార్పొరేటర్లు వేదికపై ఉండటం వేదికపై సీట్లలో కూర్చోవడానికి ఆహ్వానించిన నగరపాలక కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా బిజెపికి చెందిన నాయకులను కమిషనర్ వేదికలపై పిలిచి ప్రజలను అవమానపరుస్తున్నారని బిజెపి కార్యక్రమాల్లాగా అధికార కార్యక్రమాలు కమిషనర్ నిర్వహించడం సిగ్గుచేటన్నారు. పదవి కాలం పూర్తయిన ఇంకా మాజీ మేయర్, కొందరు కార్పొరేటర్లు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో వేదికలపై పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ కార్యాలయంలో 60 మంది కార్పొరేటర్ల పదవి కాలం పూర్తయిన బోర్డుపై ఉన్న వారి పేర్లు ఇంకా తొలగించడం లేదని వెంటనే వాటిని తీసేయాలని సురేందర్ రెడ్డి,రాజు డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు



**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి వివాహ వార్షికోత్సవం సందర్భంగా, 50వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు, ఆయన్ను పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. మంత్రి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బీఆర్ఎస్ శ్రేణులు



**కడ్తాల్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్లకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు 45 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు, మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ ఐదు రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బొడ్రాయి పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యు లు వచ్చినా ప్రజాప్రతినిధులు, నాయకులకు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ ఆలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర బస్తీవాసులకు డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ

-అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకున్న బండి సంజయ్



**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ లోని వడ్డెర బస్తీ వాసులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు డ్రిల్లింగ్ మిషన్లను అందజేశారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగి వడ్డెరబస్తీలోని దాదాపు 25 ఇండ్లు పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఇంటి సామాను, సర్టిఫికెట్లు, డబ్బులు సైతం ఆ ప్రమాదంలో బూడిదయ్యాయి. నాడు బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధిత కుటుంబాలకు తినడానికి ఇబ్బంది లేకుండా 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఆ తరువాత బాధిత కుటుంబాలు మళ్లీ ఇండ్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 13 డ్రిల్లింగ్ మిషన్లను కొనుగోలు చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ గతంలో కరీంనగర్ ప్రశాంత్ నగర్ లోని వడ్డెర బస్తీలో దగ్ధమైన గుడిసె వాసులను అన్ని విధాలా ఆదుకునేందుకు క్రుషి చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలు తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించడంతోపాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

## జూన్ 3 నుంచి పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు



**నాగర్ కర్నూల్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్ ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 332 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రజా పరిషత్ హైస్కూల్ కేంద్రంలో ప్రత్యేక పరీక్షా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ వెల్లడించారు. విద్యార్థులు సమయానికి హాజరై, పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు.

## పామ్ ఆయిల్ రైతుపై దిగుమతి సుంకం తగ్గింపు ప్రభావం

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి.



**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కేంద్ర ప్రభుత్వం పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడం వల్ల పామ్ ఆయిల్ సాగుచేసే రైతులపై తీవ్ర ప్రభావం పడ్తుందన్నారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగు పెంచడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు ఇస్తుందని, దీనితో రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగు చేయడానికి రైతులు ముందుకొస్తున్నారని గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం.. పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం తగ్గించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇది దిగుమతి చేసుకునే పరిశ్రమలకు లాభం చేరుకుతుందన్నారు. ఒకపక్కన రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ, సబ్సీడీలు ఇస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం పిడుగులాంటి ఈ నిర్ణయం పామ్ ఆయిల్ తోటల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గతంలో కూడా మల్టీనేషనల్ కంపెనీలకు దిగుమతి సుంకం తగ్గించి కంపెనీలకు లాభాలు చేకూర్చిపెట్టింది. ఈ దిగుమతి, ఎగుమతి పాలసీ.. పామ్ ఆయిల్ తోటల వ్యవసాయంపైన ప్రభావం పడకుండా ఉండాలి అంటే .. కేంద్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, రైతులను కూడా బాగసౌమ్యం చేసి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ దిగుమతి పై సుంకాన్ని తగ్గించి తెలంగాణాలో సాగుచేసే పామ్ ఆయిల్ రైతులకు భారీ పెట్టుబడులు పెట్టి తోటలుపెంచి, ఆ లాభాలు రైతుకు అందకముందే ఈ నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ రైతు కమిషన్ తీవ్రంగా పరిగణలోకి తీసుకుంటుందన్నారు.

## చదరంగం క్రీడ వలన మానసిక స్థైర్యం పెరుగుతుంది

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-జూన్ 4వ తేదీన జరగబోతున్న చదరంగం పోటీల కరపత్రం విడుదల
-కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : చదరంగం క్రీడ వల్ల బాల బాలికలలో మానసిక స్థైర్యం పెరుగుతుందని, తద్వారా బాల బాలికలు మానసికంగా ఎలాంటి పరిస్థితులైన తట్టుకోగలిగే శక్తి వస్తుందని, తద్వారా ఎలాంటి పోటీనైనా తట్టుకొని విద్యారంగంలో అభివృద్ధి చెందుతారని, ఎలాంటి పోటీ పరీక్షల కైనా భయపడకుండా సిద్ధపడతారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ పక్కన గల పతంజలి యోగా సెంటర్ లో నిర్వహించనున్న చదరంగం పోటీల కరపత్రాన్ని ఈరోజు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బాల బాలికలకు విద్యా పరంగా, క్రీడలపరంగా తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా చదరంగ పోటీల నిర్వాహకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలు అందజేస్తానని మాట ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు



**ఆమనగల్లు, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. శనివారము కడ్తాల్ పట్టణం మైసిగండి గ్రామంలో ఆమనగల్లు బ్లాక్ స్థాయి జర్నలిస్టుల నూతన కార్యవర్గాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నరసింహ,అధ్యక్షులుగా శంకర్,ప్రధాన కార్యదర్శిగా నరేష్, ఉపాధ్యక్షులుగా శేఖర్, హఫీజ్, లక్ష్మణ్ , కోశాధికారిగా యాదగిరి సంయుక్త కార్యదర్శులుగా తిరుపతయ్య, తిరుపతయ్య గౌడ్, ప్రచార కార్యదర్శిలుగా రవి, గణేష్, సహాయ కార్యదర్శిగా శేఖర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, అజీమ్ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ గా ఆనంద్, జిల్లా కమిటీ సభ్యులుగా యూనుస్, వెంకటేష్, చంద్రశేఖర్ లను ప్రతిపాదిస్తున్నట్లు తీర్మానము చేశారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి నరేష్ అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్, జిల్లా నాయకులు సురేష్, శ్రీనివాస చారి, గణేష్, చంద్రశేఖర్, రఘుపతి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను జూన్ 2న అమలు చేయాలి

**-జంగాల పెళ్లి కుమార్**



**కరీంనగర్, మే 31(నీలగిరిఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీమతి ఇందిరా గాంధీ విగ్రహానికి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే అవతరణ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైనటువంటి వైఖరి ప్రకటించాలని ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారుల అంశం చేర్చడం శుభపరిణామం,అదేవిధంగా ఇచ్చినటువంటి హామీలను తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారికంగా స్పష్టమైన వైఖరి తెలపాలని ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒక విశ్వాసం తెలంగాణ ఉద్యమకారులకు ఉన్నదని ఆ నమ్మకాన్ని నిడబెట్టుకోవాలని ఉద్యమకారులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి ,ఉత్తర తెలంగాణ మహిళాఅధ్యక్షురాలు అయిల ప్రసన్న, అంజలి, మున్నా, గౌరీ విజయ,భార్గవి, శెంకర్ ఎల్లయ్య,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు

**కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి**



**వనపర్తి,మే 31( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గోపాల్పేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ, డి.ఎస్.పి పార్టీ సీనియర్ నాయకులు, యువకులు శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీరమల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తన నివాస కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలోమున్ననూరు గ్రామబి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు డి. కృష్ణారావుబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఅడ్డాకుల దేవయ్యఅడ్డాకులఅంజనయ్యడిఎస్పి పార్టీ గ్రామ నాయకులుహరీష్, హరిబాబు నరసింహ, సీనియర్ నాయకులు అగ్రరపు బాలకృష్ణయ్యఅగ్రరపు శివ, కావలి యాదయ్య, డి శివ,ఏ తిరుపతయ్య, వంగూరు రవి, బీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, గోకారి శేషు, యంగని మధు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారుకార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలరెడ్డి ఆర్ సత్యన్నకే నరసింహ కావలి రాములుఈ రాజేశ్వర్ రెడ్డి, కే చంద్రయ్యఎం బాలపీరుబి శివ శంకర్ గౌడ్, కే శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**




# రైతులను మోసం చేసిన సీడ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోండి

**- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**
**-కుక్కడం గ్రామం రైతుల ఫిర్యాదుపై స్పందన**
**- జిల్లా కలెక్టర్‌కు సూచనలు**
**-ఆకలితో వచ్చిన అన్నదాతలకు ఆదరణ**



హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్): రాష్ట్రవ్యాప్తంగా రైతులను మోసం చేసే సీడ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కమిషన్ చైర్మన్ శ్రీ కోదండరెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. తాజాగా సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం కుక్కడం గ్రామానికి చెందిన పది మంది వరి విత్తనోత్పత్తి రైతులు "శక్తి సీడ్ కంపెనీ" తమను మోసం చేసిందని రైతు కమిషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్యను సుదీర్ఘంగా విన్న కోదండరెడ్డి మాట్లాడుతూ, "రైతుల శ్రమను దోచుకునే సంస్థలపై ఉపేక్ష ఉండదు. తక్షణమే జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ పవర్‌కు ఫోన్ చేసి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరాను," అని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు కూడా రైతుల సమస్యను వివరించారు. రైతుల ప్రకారం, యాసంగి పంట సమయంలో శక్తి సీడ్ కంపెనీ తమతో ఒప్పందం చేసుకొని ఉచితంగా విత్తనాలు, ఎకరాకు రూ.20,000 పెట్టుబడి సహాయం, పంట తర్వాత క్వింటాలుకు రూ.12,500 చెల్లిస్తామన్న హామీలు ఇచ్చిందని తెలిపారు. అయితే పంట పూర్తయిన తర్వాత, ధాన్యం బస్తాలను లారీలో ఎక్కించిన తర్వాత క్వింటాలుకు 10 కేజీల "కట్టింగ్" ఉంటుందని కంపెనీ ప్రతినిధులు చెప్పడం Started, ఇది మోసంగా భావిస్తున్నట్టు రైతులు ఆరోపించారు. ఈ విషయాన్ని కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించిన ఆయన, "రైతుల నమ్మకాన్ని దెబ్బతీయడాన్ని తట్టుకోలేం. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే.. ఇలాంటి వ్యవహారాలు ముదురు దృష్టిని కలిగిస్తాయి," అని పేర్కొన్నారు.

**రైతు ఆకలికి ఆదరణ.. ఆవేదనకు న్యాయం**

మధ్యాహ్నం కమిషన్ కార్యాలయానికి ఆకలితో చేరిన రైతులకు, చైర్మన్ కోదండరెడ్డి స్వయంగా సమోసా, చాయ్ ఇప్పించి ఆత్మీయత చూపారు. అనంతరం ఒక్కో రైతు సమస్యను సుదీర్ఘంగా వినడంతో పాటు వారికి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

**-బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి**
**-అన్నోజిగూడ గ్రామ బూతు కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ఎన్నిక**



**కందుకూరు,మే 31( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బిజెపి పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేయాలి అని బిజెపి కందుకూరు మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు.శనివారం కందుకూరు మండలం అన్నోజిగూడ గూడ గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి కమిటీనీ ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి,బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ ఊటు మహేందర్,మండల ఉపాధ్యక్షుడు సురసాని భూమి రెడ్డి హాజరయ్యారు.అన్నోజిగూడ గూడ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కాకి గౌతమ్ ముదిరాజ్,ప్రధాన కార్యాదర్శి అంకర్ల కృష్ణ,ఉపాధ్యక్షుడు మారమోని రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు.దేశ అభివృద్ధి మన బాధ్యత అన్నారు.సమిష్టిగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ప్రతీ కార్యకర్త సైనికుల వలే పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో బాబయ్య,రామ్ చందర్,ఢిల్లీ శ్రీనివాస్,పుచ్చల విష్ణు,కృష్ణ భాను,పుచ్చల విష్ణు,ఢిల్లీ శ్రీను,మారమోని బావయ్య,ఢిల్లీ భాను,ఢిల్లీ జగదీష్,ఢిల్లీ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రీప్రైమరీకి డీ.పీ.ఎస్.ఈ కోర్సు చేసిన వారే అర్హులు.

**మెదక్ జిల్లా-మే 31( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే నూతన విద్యా విధానం-2020 మరియు NCTE గైడ్ లైన్స్ ప్రకారం ఏర్పాటు చేసే తెలంగాణ ఫౌండేషన్ స్కూల్స్ / ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో, డీఎస్సీలో ప్రీ ప్రైమరీ టీచర్లుగా రెండు సంవత్సరాల (డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్)డీ.పీ.ఎస్.ఈ కోర్సు పూర్తిచేసిన వారినే నియమించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ అసోసియేషన్ (TGDPSESA) విజ్ఞప్తి చేసింది.ఈమేరకు TGDPSESA సంఘం వైస్ ప్రెసిడెంట్ జాదవ్ శ్రీకాంత్ మరియు ముఖ్య



కార్యదర్శి ఆకుల సురేష్ గారు రెవెన్యూ, పౌర సరఫరా మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ గారిని హైదరాబాద్ లో కలిసి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై

- "చార్ పత్తా" సినిమా మొదలైంది
- నిర్మాత, దర్శకత్వం కాంగ్రెస్ పార్టీదే
- 6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ
- బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ...
- పార్టీతో బీఆర్ఎస్ పొత్తు ప్రసక్తే లేదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే
- భారతసైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి
- ఈసారి బీజేపీకి అవకాశమిచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా బీజేపీని అడ్డుకోలేవు
- 14 పంటలకు ఎమ్మెస్పీ పెంపు హర్షణీయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....




**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల దృష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. ఈరోజు కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో, బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... గతంలో కరీంనగర్ లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్ లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కేంద్ర మంత్రితోపాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశారు. అందరికీ నిత్యావసర వస్తువులన్నీ అందించారు. అట్లాగే ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందించారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశారు. గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్ల వ్యయంతో 23 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినం. అందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అట్లాగే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 33 లక్షల కోట్ల నిధులతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.64 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 23 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తున్నాం. అందులో భాగంగానే రూ.30 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ని ప్రారంభించుకున్నాం. రాబోయే రోజుల్లో సీఆర్ఐఎఫ్ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తాం. ఇక ఇతర విషయాల్లోకి వస్తే... పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో బీజేపీ ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్పీ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరల ప్రకారం, వడ్లకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 69 రూపాయలు పెంచారు. పెంచిన ధరతో కలిపి సాధారణ వడ్లకు MSP 2,369 రూపాయలు, 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు 2,389 రూపాయలైంది. యూపీఏ హయాంలో వడ్లకు కనీస మద్దతు ధర రూ.1310 ఉంటే...మోదీ హయాంలో రూ.2389లకు పెరిగింది. అంటే గతంలో ఇచ్చిన హామీ మేరకు MSP 81 శాతం పెంచారు.

వీటితోపాటు పత్తి 589 రూపాయలు, నువ్వులు రూ. 579 రూపాయలు, మొక్కజొన్న 2,400 రూపాయలదాకా కనీస మద్దతు ధర పెంచినం.. నూనెగింజల విషయానికొస్తే పల్లీలకు 480 కు, సన్ ఫ్లవర్ కు 441, సోయాబీన్ కు 436 ల చొప్పున కనీస మద్దతు ధర పెంచినం. పప్పుధాన్యాల విషయానికొస్తే కందులకు 450, పెసరపప్పుకు 86లు, మినుములకు 400 రూపాయలు అదనంగా ఎమ్మెస్పీ పెంచినం. మోదీ ప్రభుత్వం వచ్చాక వడ్లకు 81 శాతం, జొన్నలకు 147 శాతం, సజ్జలకు 122 శాతం రాగులకు 226 శాతం, మొక్కజొన్నకు 83 శాతం, పెసర్లకు 95 శాతం, పల్లీలకు 82 శాతం కనీస మద్దతు ధర పెరిగింది. వీటితోపాటు యూరియా ధర మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ ఆ భారమంతా కేంద్రమే భరిస్తూ రైతులకు సబ్సిడీపై అందిస్తూ రైతులకు ఒక్కో ఎకరానికి 18 నుండి 20 వేల రూపాయలదాకా పెట్టుబడి భారాన్ని తగ్గించింది. ఇగ పండించిన వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేస్తోంది. గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే దాదాపు 2 లక్షల 29 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. రాబోయే రోజుల్లో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో కేంద్రం చేయాల్సిందంతా చేస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసింది. యాసంగి వడ్లకు సంబంధించి రైతులు ఎన్ని బాధలు పడ్డరో కళ్లారా చూసినం. వానలతో పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించిర్రు. తాలు, తడిసిన వడ్లని సాకు చూపుతూ క్వింటాలుకు పది కిలోలదాకా కటింగ్ చేసి రైతులను దోచుకున్నరు. ఇగ బోనస్ పైసలిస్తమన్నరు. ఇంతవరకు నయాపైసా ఇయ్యలే. అసలు వడ్ల కొనుగోలు పైసలే ఇంతవరకు రాలేదని రైతులంతా మొత్తుకుంటున్నరు. రైతుల విషయంలో కేసీఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. అన్నీ గాలికి వదిలేసి 18 నెలలుగా టైంపాస్ పొలిటిక్స్ చేస్తున్నారు. 6 గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారు. కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయింది. ఢిల్లీకి పోయి మూటలు అప్పగించడం తప్ప కాంగ్రెసోళ్లతో ఏదీ చేతగాదని తేలిపోయింది. వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. గోవులను కూడా రక్షించకపోతే ఎట్లా? సరైన సౌకర్యాలు కల్పించి వాటిని కాపాడాల్సిన బాధ్యత వాళ్లపై లేదా? అట్లాగే గోవుల సంఖ్యకు తగినట్లుగా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకునేలా ఆలయ ఈవోతో మాట్లాడతా. అట్లాగే రాజన్న ఆలయంలో భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆదాయం కూడా పెరుగుతున్నందున భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలే తప్ప భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు. భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచిపోషించేలా ఉన్నాయి. రాఫెల్ యుద్ధ విమానాలను వినియోగించింది భారత సైన్యం. వాటిని విమర్శించడమంటే భారత సైన్యంపై కాంగ్రెస్ కు నమ్మకం లేనట్లుగా భావించాల్సి ఉంటుంది. ఆర్మీ చీఫ్ పై విశ్వాసం లేదా? మాట్లాడితే ఇందిరాగాంధీ గురించి మాట్లాడతారు. ఇందిరా హయాంలో యుద్ధం జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయింది? పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎందుకు విడిచిపెట్టారు? కాశ్మీర్ లో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలకు అనుమతి ఇచ్చిందెవరు కాంగ్రెస్సే కదా? పుల్వామా దాడిలో భారత సైనికులను చంపితే పాకిస్తాన్ భూభాగంలోకి చొరబడి ఉగ్రవాదులను మట్టుబెట్టిన చరిత్ర భారత సైన్యానికి ఉంది. అమెరికాలో సెప్టెంబర్ 11 దాడుల్లో ట్విన్ టవర్స్ పై ఉగ్రవాదులు దాడి చేస్తే 10 ఏళ్లదాకా ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకోలేకపోయింది. కానీ పెహల్ గాం ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకపోయి ఉగ్రవాదులను, ఉగ్రవాద శిబిరాలను మట్టుపెట్టిన గొప్ప చరిత్ర భారత సైన్యానికుంది. ఈటల రాజేందర్, హరీష్ రావు భేటీ అయ్యారనే విషయం నాకు తెలియదు. ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. కవిత విషయంలోనూ ఇదే డ్రామా నడుస్తోంది. కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ, దర్శకత్వంలో "చార్ పత్తా" సినిమా నడుస్తోంది. ఇందులో కేసీఆర్ ను జోకర్ గా మార్చారు. నేనడుగుతున్నా. కవిత ఎపిసోడ్ తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతోందా? మీడియా కూడా ఆలోచించాలి. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా చిట్ చాట్ ల పేరుతో ప్రజల దృష్టి మళ్లించే కుట్ర జరుగుతోంది.

మీకు తెలుసు కదా...గతంలో బీఆర్ఎస్ పాలనలో చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లోకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని, నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని మాయ మాటలు చెప్పి వాళ్లను బీజేపీలోకి వెళ్లకుండా చేశారు. అసలు బీఆర్ఎస్ అంటేనే కుటుంబ, అవినీతి పార్టీ, అవినీతి పార్టీ. కవితను అరెస్ట్ చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించింది. కానీ అట్లాంటి అవినీతి, కుటుంబ పార్టీని మేం దగ్గరకు కూడా రానీయ్యలేదు. అసలు కుటుంబ పార్టీలకు బీజేపీ దూరం. ఇవన్నీ తెలిసే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కల్వకుంట్ల ఆర్ట్స్ ప్రొడక్షన్ లో కాంగ్రెస్ నిర్మాతగా, డైరెక్టర్ గా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తున్నరు. వాళ్లు ఎన్ని డ్రామాలాడినా బీఆర్ఎస్ ను దగ్గర తీసే ప్రసక్తే లేదు. ఆ పార్టీతో పొత్తు ఊసే ఉండదు.

ప్రజలు అన్నీ గమనించారు. కాంగ్రెస్ దొంగ హామీలను, బీఆర్ఎస్ మోసాలను కళ్లారా చూశారు. బాధలు పడ్డారు. అందుకే ఈసారి కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారు. దీంతోపాటు "అందరికీ ఇచ్చాం అవకాశం....ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం"అని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

- మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
- నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
- ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

- చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
- కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను పున: పరిశీలించుకోవాలి

**- తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ**



**ఇబ్రహీంపట్నం, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసన సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం సత్వరమే సర్దుబాటుకు సంబంధించినటువంటి ఉత్తర్వులను పునః పరిశీలించాలి అని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక పిఎస్హెచ్ఎం ని నియమించాలని, 30 మంది లోపు విద్యార్థులు ఉంటే ఇద్దరు టీచర్లు, 60 వరకు ఉంటే నాలుగురు టీచర్లు ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులు సవరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది టీచర్లు ఉన్నప్పుడు ప్రజలకు నమ్మకం పెరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తారని, టీచర్ల సర్దుబాటు విషయం కూడా బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత అమలు చేయాలని అన్నారు.

# వెల్దండలో గద్దర్ విగ్రహాన్ని పరిశీలించిన నిర్మాణ కమిటీ.

**కల్వకుర్తి, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



కల్వకుర్తి పట్టణంలో ప్రజా నౌక గద్దర్ విగ్రహావిష్కరణ ఏర్పాటుకు విస్తృత సన్నాహాలు జరుగుతున్నాయి. నిర్మాణ కమిటీ సభ్యులు వెల్దండలో విగ్రహ స్థలాన్ని పరిశీలించి సభ ఏర్పాటుపై మంతనాలు జరిపారు. అతి త్వరలో విగ్రహావిష్కరణ సభలి నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు సహకరిస్తే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, జక్కగోపాల్, బిక్షపతి, బొజ్జన్న, వీరస్వామి మాదిగ, కొట్టెగారి శేఖర్, సావిత్రి నరసింహ, జూపల్లి రాములు యాదవ్, జంగయ్య పాల్గొని విగ్రహ నిర్మాణానికి సంబంధించిన తుది సమావేశాన్ని నిర్వహించారు.

# మన ప్రధాని వాజ్‌పేయి..'

**బీహార్ సీఎం నితీశ్ కుమార్**



**బీహార్ మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

బీహార్ (లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో ఆ రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. భారీ బహిరంగసభలు ఏర్పాటు చేసి ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే రోహ్‌తాస్ జిల్లా లో ఎన్డీఏ ప్రభుత్వం భారీ బహిరంగసభను ఏర్పాటు చేసింది. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోదీ ) కూడా హాజరయ్యారు.సభలో సీఎం నితీశ్ కుమార్ మాట్లాడుతూ.. 'మన ప్రధాని వాజ్‌పేయి..' అని వ్యాఖ్యానించారు. దాంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆ వెంటనే పొరపాటును గ్రహించిన నితీశ్ కుమార్.. 'సారీ.. ఆయన ఇంతకుముందు సేవలందించారు' అని సవరించుకున్నారు. దాంతో సభలో ఒక్కసారిగా నవ్వులు విరబూశాయి. ఆ తర్వాత నితీశ్ కుమార్ ప్రధాని నరేంద్రమోదీని ప్రశంసల్లో ముంచెత్తారు.

## బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు గట్టు



**వనపర్తి,మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ జూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగావనపర్తి బి ఆర్ ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి సంయుక్తంలో ఉచిత కంటి వైద్య శిబిరం వనపర్తి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలిపారు.జూన్ 2-06-2025 సోమవారం సమయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీఅభయాంజనేయ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గర, 20వ వార్డు, గాంధీనగర్, వనపర్తిలో కావున వనపర్తి ప్రజలు, పార్టీ శ్రేణులు అందరు ఈ శిబిరం లో పాల్గొనాలి అని తెలిపారు ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ లో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, మాణిక్యం, ర్యాల కృష్ణయ్య రెడ్డి, తిరుపతయ్య యాదవ్, ధర్మ నాయక్, సూర్యావంశం గిరి, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, అలీం, యుగేందర్ రెడ్డి, సయ్యద్ జమీల్, జహంగీర్, కుమ్మరి సత్యం, నాయక్, నరసింహ, కరుణాకర్, బాలరాజు, మునికుమార్, రామస్వామి, నందిమల్ల సుబ్బు, సౌమ్య నాయక్ ముఖ్యులు పాల్గొన్నారు.

## రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సర్వేయర్



**రాజన్న సిరిసిల్ల,మే 31 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎల్లారెడ్డిపేట మండలం చంద్రంపేట గ్రామంలో జరుగుతున్న సర్వేయర్ల సమావేశంలో, అదే గ్రామానికి చెందిన వ్యక్తిని లంచం డిమాండ్ చేసిన సర్వేయర్ నాగరాజు,లంచంతీసుకుంటుండగా దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ పశువుల కంటైనర్





**వెల్దండ,మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కొత్త చెక్ పోస్ట్ శనివారం ఉదయం 9 గంటలకు , వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల విస్తృత తనిఖీ లో భాగంగా ఏపీ లోని తుని పట్టణము నుంచి కంటైనర్ లో పశువులను తరలిస్తుండగా కొత్త చెక్ పోస్ట్ వద్ద కంటైనర్ పోలీసులు తనిఖీ చేయగా అందులో 68 పశువులు హైదరాబాదుకు కబేలాలకు తరలిస్తున్నారు. సమాచారం. ఏఎస్ఐ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు గోపాల్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు పశువైద్యాధికారి శ్యాంసుందర్ కి తెలియజేయడంజరిగింది.అధికారి సమక్షంలో పశువులను పరిశీలించి రాచూర్ దగ్గరలోనే గోశాలకు తరలించడం జరిగింది. అదేవిధంగా పోలీసులు.కేసు నమోదు చేయడం జరిగింది.

## గోశాల ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**వేములవాడ, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత వారం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో మృత్యువాత పడుతున్న కోడెలు గురించి రాజన్న సిరిసిల్ల కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అనారోగ్యం గురైన కోడెలకు మెరుగైన చికిత్స కోసం ఆరుగు డాక్టర్ల బృందాన్ని ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు ఉట్నూరి రాధాకృష్ణ రెడ్డి గోశాలకు సంబంధించిన పూర్తిస్థాయి పశు వైద్యాధికారి, గోశాలకు సంబంధించిన లేబర్స్, సీసీ కెమెరాలు ఏర్పాటు, సిబ్బంది బయోమెట్రిక్ గురించి సలహాలు ,సూచనలు ,వసతులు గురించి కలెక్టర్ గారికి వివరించారు ఇట్టి కార్యక్రమంలో చేపూరి అశోక్ ,గడప కిషోర్ రావు, గౌరిశెట్టి శ్రీనివాస్, గుంటుకు పురుషోత్తం తదితరులు కలెక్టర్ తో సందర్శించి గోశాల గురించి వివరించారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు





– ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వేణు.

**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్ ను శనివారం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి,సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తితో ఏఐఎస్ఎఫ్ లో చేరి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యారంగంలో మార్పుల కోసం అనేక పోరాటాలు శ్రీనివాస్ చేశాడని, ఏఐవైఎఫ్ నాయకుడిగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వారి సమస్యలపై కూడా ఎన్నో ఉద్యమాలు నిర్మించాడని, అనంతరం సిపిఐ లో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా, కార్యవర్గ సభ్యులుగా,కరీంనగర్ నగర కార్యదర్శిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసి నేడు జిల్లా కార్యదర్శి స్థాయికి అతి చిన్న వయస్సులో ఎదగడం అభినందనీయమని, భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో రైతు సంక్షేమ విభాగాన్ని జోడించాలి

-రైతుల కుటుంబాలకు విద్యా, వైద్య రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి
-రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి,మే 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశంలో కీలకమైన వ్యవసాయ శాఖతోపాటు రైతు సంక్షేమ విభాగం కూడా కలిపి ఉంటుందని, రాష్ట్రంలోని వ్యవసాయ శాఖలో కూడా రైతు సంక్షేమ విభాగాన్ని జోడించాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్.డీ) లో జరిగిన ప్రభుత్వ జూనియర్ అసిస్టెంట్ల శిక్షణ తరగతుల్లో " రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి " అనే అంశంపై ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ నుంచి రైతు సంక్షేమం విభాగాన్ని తొలగించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోని ప్రభుత్వంలో కూడా వ్యవసాయ శాఖలో రైతు సంక్షేమ విభాగం లేదని, దీనిని వెంటనే జోడించాలని చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అని ఉండాలని ఆయన సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల కాలంలో వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ అని ఉండేదని, ఇదే విధానం పక్క రాష్ట్రంలో కూడా కొనసాగుతోందని చిన్నారెడ్డి గుర్తు చేశారు. దేశానికి అన్నదాత, వెన్నెముక అయిన రైతుల కుటుంబాలకు విద్యా, వైద్యం, బస్సు ప్రయాణాలతో పాటు పలు రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. అనేక కష్ట నష్టాలను ఓర్చుకుని పంటలు పండిస్తున్న రైతుల కుటుంబానికి చెందిన పిల్లలకు విద్యా సంస్థల్లో అడ్మిషన్స్ లో రిజర్వేషన్స్ కల్పించాలని, వైద్యంలో రాయితీ కల్పించాలని చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంలో కూడా కృత్రిమ మేధో ( ఏ.ఐ. ) సాంకేతికత ఉపయోగంలోకి వస్తోందని, దీని వల్ల పంటలకు సోకే వ్యాధుల స్పాట్ కచ్చితంగా తెలుస్తుందని చిన్నారెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగం గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్ హెడ్ కెప్టెన్ పాండురంగారెడ్డి, ఫ్యాకల్టీ బీ. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు యాదగిరి కొడుకు స్వర్గీయ అశోక్ కు ఘన నివాళులు...



**ఇనుగుర్తి, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు j వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు స్వర్గీయ అశోక్ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై మే నెల 21వతేదీ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శనివారం అశోక్ దశదిన కర్మకాండ ఇనుగుర్తిలో జరిగింది.ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## భవాని గ్యారేజ్ లో అగ్నిప్రమాదం



**కల్వకుర్తి,మే 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని, భవాని గ్యాలరీలో శనివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు నిర్వాహకులు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న భవాని గ్యారేజ్, ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొనె లోపే మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. అని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## పాక్ 600 డ్రోన్ల ప్రయోగం.. అన్నింటినీ కూల్చేశాం

**అహ్మదాబాద్, మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
ఆపరేషన్ సిందూర్ (సమయంలో పాకిస్థాన్ 600కు పైగా డ్రోన్లు ప్రయోగించినట్టు- బీఎస్ఎఫ్ గుజరాత్ ఐజీ అభిషేక్ పాఠక్ సంచలన విషయం వెల్లడించారు. అయితే వాటన్నింటినీ భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లు విజయవంతంగా కూల్చేసినట్టు చెప్పారు. పౌరులకు కానీ, సెక్యూరిటీ సిబ్బందికి కానీ ఎలాంటి హాని కలుగకుండా డిఫెన్స్ మెకానిజం అద్భుత పనితీరు ప్రదర్శించిందని గాంధీనగర్‌లో మీడియాతో శనివారంనాడు మాట్లాడుతూ చెప్పారు.

# టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను
# వెంటనే నిలుపుదల చేయాలి!

-సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత సరికాదు!!
-బడిబాటను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి
-టీపీటీఎఫ్ డిమాండ్ ...




**హైదరాబాద్,మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):** తెలంగాణ విద్యాశాఖ పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం అనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ఒకవైపు చెపుతూనే మరొకవైపు విద్యాశాఖ శుక్రవారం నాడు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పున ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని, వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు, 60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని విధించినారు. ఇట్లాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు. ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు. బడిబాట అనంతరం జూన్ 30వ తేదీ నాటికి నమోదైన విద్యార్థుల సంఖ్య తో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని, ప్రాథమిక పాఠశాలలో కనీసం 10 లోపు పిల్లలకు ఒక టీచరు, 30లోపు పిల్లల వరకు ఇద్దరు టీచర్లు , 50 మంది పిల్లల వరకు నలుగురు టీచర్లు, 50 నుండి 75 మంది పిల్లల వరకు ఉన్న పాఠశాలలకు ఐదుగురు టీచర్ల చొప్పున ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యేక్షంగా పాల్గొంటుందని తెలిపారు.

## గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి..

-ఎంపీ వద్దిరాజును కలిసిన ఏల్ఏచ్పీఏస్ నాయకులు...



**హైదరాబాద్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ఏచ్పీఏస్) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఏల్ఏచ్పీఏస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ల ఆధ్వర్యాన పలువురు నాయకులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తిస్తూ రాజ్యాంగంలో పొందుపర్చాలని, గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి మైదాన ప్రాంతాలలో ఐటీడీఏలను నెలకొల్పాలని కోరుతూ ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈవిధంగా తమ న్యాయమైన హక్కుల సాధనకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజుకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజేష్, దశరథ్ నాయక్ ల వెంట ఏల్ఏచ్పీఏస్ నాయకులు శివాజీ నాయక్, నందూ నాయక్, గణేష్ నాయక్,లాలునాయక్ తదితరులు ఉన్నారు.

.

# తాజ్‌మహల్‌కు ప్రత్యేక రక్షణ..

## యాంటీ డ్రోన్ వ్యవస్థ ఏర్పాటు



**అగ్రా మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):** తాజ్‌మహల్ కు ప్రత్యేక రక్షణ వ్యవస్థను కల్పించారు. ఆ పాలరాతి కట్టడం వద్ద యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అదనపు భద్రతలో భాగంగా ఈ ఏర్పాట్లు చేశారు. తాజ్ సెక్యూర్టీకి చెందిన ఏసీపీ సయ్యద్ ఆరిబ్ అహ్మద్ మాట్లాడుతూ.. యాంటీ డ్రోన్ సిస్టమ్‌ను తాజ్ పరిసరాల్లో దాన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. తాజ్‌మహల్ పరిసరాల్లో ఎటువంటి డ్రోన్లను రానివ్వకుండా యంటీ డ్రోన్ వ్యవస్థను అమర్చినట్లు ఆయన చెప్పారు. తాజ్‌మహల్ చుట్టూ 500 మీటర్ల మేర యాంటీ డ్రోన్ వ్యవస్థ నిఘా ఉంటుందన్నారు. తాజ్ నుంచి 500 మీటర్ల చుట్టూ ఎటువంటి డ్రోన్ కనిపించినా దాన్ని గుర్తించి, ధ్వంసం చేస్తుందని ఆరిబ్ చెప్పారు. వాస్తవానికి యాంటీ డ్రోన్ వ్యవస్థ.. సుమారు 8 కిలోమీటర్ల పరిధి వరకు పనిచేస్తుందని, కానీ తాజ్ పరిసరాలను సెక్యూర్టీ సున్నిత ప్రదేశంగా భావిస్తూ కేవలం 500 మీటర్ల పరిధికే పరిమితం చేసినట్లు అహ్మద్ తెలిపారు. రేడియో ఫ్రీక్వెన్సీ, జీపీఎస్ సిగ్నల్ జామ్ టెక్నాలజీ ద్వారా యాంటీ డ్రోన్ వ్యవస్థ.. డ్రోన్లను కూల్చుతుందని ఆయన తెలిపారు. డ్రోన్ కూలిపోగానే అక్కడకు ర్యాపిడ్ రెస్పాన్స్ బృందం వెళ్తుందని, తర్వాత ఆ లొకేషన్‌ను ఆధీనంలోకి తీసుకుంటారని చెప్పారు. డ్రోన్‌ను ఆపరేట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోనున్నట్లు తెలిపారు. వీఐపీలు, ప్రఖ్యాత ప్రదేశాలకు భద్రత కల్పించేందుకు యూపీ పోలీసు శాఖ యాంటీ డ్రోన్ వ్యవస్థలను వినియోగిస్తున్నది. ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభమేళా, ఆ తర్వాత గత ఏడాది అయోధ్యలో జరిగిన రామ మందిరం ఓపెనింగ్ సెర్మనీ సమయంలో హై టెక్నాలజీ యాంటీ డ్రోన్ వ్యవస్థలను వాడారు.

## అహల్య భాయ్ 300వ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో మహిళా ర్యాలీ



**కరీంనగర్, మే 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అహల్య భాయ్ 300వ శతజయంతిని పురస్కరించుకొని, కరీంనగర్‌లో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహిళా నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి బస్టాండ్ వరకు ఈ ర్యాలీ వేడుకగా కొనసాగింది. రాజ్యాదర్శానికి ప్రతీకగా నిలిచిన అహల్య భాయ్ సేవా దృక్పథాన్ని స్మరించుకుంటూ, మహిళా శక్తి, సామాజిక సమానత్వం,స్వరాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే సందేశంతో ర్యాలీ సాగింది. నాయకులు,కార్యకర్తలు,పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొని అహల్య భాయ్ ఆశయాలను ప్రజలకు అందించారు.

## ఆపరేషన్ సింధూర్. స్టేట్మెంట్ వెనక్కి తీసుకున్న కొలంబియా



**న్యూఢిల్లీ మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):** ఆపరేషన్ సింధూర్ గురించి ప్రపంచ దేశాలకు భారతీయ ఎంపీలు వివరిస్తున్న విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న అంశాన్ని మన ఎంపీలు వివిధ దేశాలకు తెలియజేస్తున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో కొలంబియా దేశం పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేసింది. పాక్ పట్ల సానుభూతి వ్యక్తం చేసింది. ఆ దేశం వెళ్లిన శశిథరూర్ నేతృత్వంలోని బృందం దీని పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కొలంబియా వైఖరి పట్ల ఇండియాన తన విముఖతను వ్యక్తం చేయడంతో ఆ దేశం దిగివచ్చింది. దక్షిణ అమెరికా దేశం తన స్టేట్మెంట్‌ను వెనక్కి తీసుకున్నది. కొలంబియా రాజధాని బొగొటలో జరిగిన కార్యక్రంలో ఎంపీ శశిథరర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో మృతి చెందిన వారి పట్ల సంతాపం తెలిపిన కొలంబియా వైఖరిని ఆయన తప్పుపట్టారు. ఇండియా అసంతృప్తితో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. పెహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు పట్ల కొలంబియా తన విచారాన్ని వ్యక్తం చేయలేకపోయిందన్నారు. పాక్ అనుకూల స్టేట్మెంట్‌ను కొలంబియా వెనక్కి తీసుకుంటుందని, ఆ తర్వాత భారత్‌కు మద్దతుగా స్టేట్మెంట్ ఇవ్వనున్నట్లు ఎంపీ శశిథరూర్ పేర్కొన్నారు. బొగోటలో ఉన్న తాడియో లొజానో యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో శశిథరూర్ ఆ వ్యాఖ్యలు చేశారు. అక్కడ మహాత్మా గాంధీకి ఆయన నివాళి అర్పించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో భారత్ విమానాలను కోల్పోయింది

-అనిల్ చౌహాన్



**హైదరాబాద్ మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):** ఆపరేషన్ సిందూర్‌లో భారత్ అధిక సంఖ్యలోనే యుద్ధ విమానాలను నష్టపోయిందని సైన్యం నిర్ధారించింది. అయితే నాలుగు రోజుల ఘర్షణలు అణుయుద్ధానికి దారితీయలేదని పేర్కొంది. "ఎన్ని యుద్ధ విమానాలు కూలిపోయాయి..ఎన్ని జెట్‌లను నష్టపోయాం .. ఇక్కడ నెంబర్లు ముఖ్యం కాదు, అవి ఎందుకు కూలిపోయాయి, అక్కడ ఏం తప్పులు జరిగాయి అన్నది ముఖ్యం" అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. శనివారం ఆయన సింగపూర్‌లో జరిగిన షాంగ్రి-లా సదస్సులో పాల్గన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆరు భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్తాన్ చేసిన వాదనను తోసిపుచ్చారు. పాకిస్తాన్ వ్యాఖ్యలు పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు. అయితే భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నారని, పరిష్కరించుకున్నారని, నిర్దేశిత లక్ష్యాల వైపు ప్రయోగించారని అన్నారు. మే 7న పాకిస్తాన్‌పై దాడుల సమయంలో భారత యుద్ధ విమానాలపై కేంద్ర ప్రభుత్వం లేదా సైనికాధికారుల మొదటి ప్రత్యక్ష వ్యాఖ్యలు ఇవి. భారత్-పాక్‌ల మధ్య అణుయుద్ధాన్ని నివారించేందుకు అమెరికా సాయం చేసిందన్న ట్రంప్ వాదనపై వ్యాఖ్యానించేందుకు అనిల్ చౌహాన్ నిరాకరించారు. కానీ ఇరువైపులా అణ్వాయుధాలను వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నాయన్న వాదన వాస్తవం కాదని అన్నారు.

## ఆసక్తి కలిగిన వారికి జీపీఓలుగా మరో అవకాశం కల్పించండి...

-డిప్యూటీ కలెక్టర్ల సంఘం
-సీసీఎల్ఏను లచ్చిరెడ్డి కోరడంతో సానుకూల స్పందన...



**హైదరాబాద్,మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):** గ్రామానికో రెవెన్యూ అధికారిని నియమించే లక్ష్యంతోనే ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ) నియామకానికి శ్రీకారం చుట్టింది. పూర్వ వీఆర్ఏ/ వీఆర్వోలకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించి ఇటీవల అర్హత పరీక్షను కూడా నిర్వహించింది. శుక్రవారం పరీక్ష ఫలితాలు కూడా వచ్చిన విషయం తెలిసిందే. ఈ అర్హత పరీక్షకు ఆసక్తి కలిగిన వారు చాలా మంది వివిధ కారణాలతో హాజరు కాలేకపోయారు. హాజరైన వారు సైతం సాంకేతిక కారణాలతో పరీక్షను సక్రమంగా రాయలేకపోయారు. వీరందరికీ కూడా మళ్లీ అర్హత పరీక్షను నిర్వహించాలని ఇప్పటికే సీసీఎల్ఏ నవీవ్‌మిట్టల్ ను డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం కోరడం జరిగింది. సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ సైతం ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు.

# బిజినెస్

## జూన్ 1 నుంచి అమెజాన్ హోమ్ షాపింగ్ స్ప్రీ




**బెంగళూరు మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
జూన్ 1 నుండి 5 జూన్ వరకు హోమ్ షాపింగ్ స్ప్రీ ఆఫర్లను అందిస్తున్నట్లు అమెజాన్ ఇండియా తెలిపింది. ఇందులో 750కి పైగా సీజనల్ హోం, కిచెన్, స్పోర్ట్స్, అవుట్ డోర్ ఉత్పత్తులుపై రూ.1,200 కనీస కొనుగోలుపై రూ.150 వరకు లేదా 10 శాతం క్యాష్ బాక్ పొందవచ్చని ఆ సంస్థ పేర్కొంది.

## పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బందిపై వేటు

**వాషింగ్టన్ మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
తమ సంస్థల్లో ఉద్యోగులను తొలగించడానికి ప్రధాన కారణం సిబ్బంది పనితీరు సరిగ్గా లేకపోవడం కాదని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల అన్నారు. ఇటీవల దాదాపు 6,000 మంది ఉద్యోగులను లేదా ప్రపంచంలోని మొత్తం మానవ వనరుల్లో 3 శాతం మందికి ఉద్వాసన పలికింది. దీనిపై సత్య నాదేళ్ల తాజాగా వివరణ ఇచ్చారు. సంస్థ పునర్వ్యవస్తీకరణలో భాగంగానే తొలగింపులు చేయాల్సి వచ్చిందని ఉద్యోగులతో జరిగిన మీటింగ్‌లో ఆయన పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ కంపెనీ తన కోపైలెట్ ఎఐ అసిస్టెంట్‌లను మరింత వేగంగా వినియోగదారులకు చేర్చడం మీద కూడా దృష్టి సారించిందన్నారు. దీనికోసం కొన్ని సంస్థలతో ఒప్పందాలను కూడా కుదుర్చుకుందన్నారు. ఎఐ టూల్స్ వాడకం మాత్రమే కాకుండా ఇందులో ఉద్యోగులకు సైతం శిక్షణ ఇవ్వాల్సిన ఉందని పేర్కొన్నారు.

## హైదరాబాద్, విజయవాడలో తులం బంగారం ధర ఎంతుందంటే..

**మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
ప్రపంచవ్యాప్తంగా పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పెరిగాయి.. గత నెల లక్ష మార్కు దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 98వేల వరకు చేరాయి.. తాజాగా బంగారం ధరలు స్వల్పంగా పెరగగా.. వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. మే 31 2025 శనివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర 97,320 ఉండగా..



22 క్యారెట్ల ధర 89,210 లుగా ఉంది.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరిగింది.. వెండి కిలో ధర రూ.100 తగ్గి.. రూ.99,800 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,320గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,210లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,320, 22 క్యారెట్ల ధర రూ.89,210లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,800 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,470, 22 క్యారెట్ల ధర రూ.89,360లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.99,800లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,320, 22 క్యారెట్ల ధర రూ.89,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,800లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,320, 22 క్యారెట్ల ధర రూ.89,210 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,800లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,320, 22 క్యారెట్ల ధర రూ.89,210 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,800లుగా ఉంది.

## మరింత ఆకర్షణీయంగా.. వాట్సాప్ స్టేటస్ కోసం నాలుగు సరికొత్త ఫీచర్లు

**మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం అధిక శాతం మంది ఉపయోగిస్తున్న ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్‌లలో వాట్సాప్ మొదటి స్థానంలో ఉంది. ఈ యాప్‌ను ప్రస్తుతం ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా నిర్వహిస్తోంది. ఇప్పటికే ఎన్నో ఆకట్టుకునే ఫీచర్లను వాట్సాప్‌లో అందిస్తున్నారు. అనేక కొత్త ఫీచర్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇప్పటికే స్టేటస్‌కు పాటల్ని జోడించడం, నచ్చిన వ్యక్తులను 'మెన్షన్' చేసే సదుపాయం తీసుకొచ్చిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ త్వరలో మరో నాలుగు సరికొత్త స్టేటస్ ఫీచర్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విషయాన్ని మెటా తన అధికారిక బ్లాగ్‌లో ప్రకటించింది. నచ్చిన లేఅవుట్, మోర్ విత్ మ్యూజిక్, ఫొటో స్టిక్కర్స్, యాడ్ యువర్స్.. ఈ నాలుగు స్టేటస్ ఫీచర్లను యూజర్లకు




త్వరలో పరిచయం చేయనున్నట్లు వెల్లడించింది.

**కొత్త ఫీచర్లు ఇవే..**

వాట్సాప్ యాప్‌లోనే కొల్లేజ్ ను సృష్టించే సౌకర్యాన్ని అందిస్తోంది. నచ్చిన లేఅవుట్ తో కొల్లేజ్‌ను రూపొందించవచ్చు. ఎడిటింగ్ టూల్స్ సాయంతో స్టేటస్‌లను మరింత ఆకర్షణీయంగా తయారు చేసుకోవచ్చు. యూజర్లు గరిష్ఠంగా ఆరు ఫొటోలను ఎంచుకొని, వాటిని వివిధ లేఅవుట్‌లలో కొల్లేజ్‌గా రూపొందించుకోవచ్చు.

-ఇక రెండోది.. వాట్సప్ స్టేటస్‌లకు మ్యూజిక్ యాడ్ చేసే సదుపాయాన్ని మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ తాజాగా తీసుకొచ్చింది. ఈ 'మోర్ విత్ మ్యూజిక్' ఫీచర్‌తో యూజర్లు ఒక పాటను నేరుగా వారి స్టేటస్‌గా పోస్ట్ చేయొచ్చు.

-ఫొటోలను స్టిక్కర్లుగా మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. దీని సాయంతో ఫొటోను స్టిక్కర్‌గా మార్చేసి స్టేటస్‌లో పోస్ట్ చేయొచ్చు. మీకు నచ్చిన విధంగా స్టైలింగ్ చేస్తూ ప్రత్యేకతను చాటొచ్చు.

-ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌ల్లో ఇప్పటికే విజయవంతమైన ఇంటరాక్టివ్ టూల్ 'యాడ్ యువర్స్' ఫీచర్ త్వరలో వాట్సప్‌లోకి వచ్చేస్తోంది. దీనివల్ల యూజర్లు తమ ఫ్రెండ్స్‌ను స్టేటస్ సంభాషణలో చేర్చొచ్చు. ఈ కొత్త ఫీచర్లతో వాట్సప్ స్టేటస్ మరింత ఆకర్షణీయంగా మారనుంది.

# స్పోర్ట్స్

## పంజాబ్ కింగ్స్‌ను భయపెడుతోన్న రోహిత్ వజ్రాయుధం..

### ఇప్పటికే 4 జట్లు బలి..

**మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
ఐపీఎల్ 2025 లీగ్ దశ ముగిసి, ప్లేఆఫ్స్ సందడి మొదలయ్యింది. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోవడంలో, ముఖ్యంగా కీలకమైన మ్యాచ్‌లలో విజయం సాధించడంలో రోహిత్ శర్మ పాత్ర ఎంతో కీలకమైనది. కెప్టెన్సీ భారం లేకపోయినా, ఒక ఓపెనర్‌గా రోహిత్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. రోహిత్ ఇప్పటివరకు నాలుగు అర్ధ సెంచరీలు సాధించి, నాలుగు ప్రత్యర్థి జట్లను టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడంలో పరోక్షంగా తన వంతు సహకారం అందించాడు. ఇప్పుడు క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉన్న ముంబై ఇండియన్స్ ఆశలన్నీ మరోసారి 'హిట్‌మ్యాన్' మీదే ఉన్నాయి. ఈ సీజన్‌లో రోహిత్ శర్మ 14 మ్యాచ్‌లలో 410 పరుగులు సాధించాడు. రోహిత్ అత్యధిక స్కోరు 81. ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై సాధించిన ఈ 81 పరుగుల ఇన్నింగ్స్, ముంబై ఇండియన్స్‌ను క్వాలిఫైయర్ 2కు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషించింది. గుజరాత్



టైటాన్స్‌ను ఓడించి, ఆ జట్టును టోర్నమెంట్ నుంచి బయటకు పంపిన సంగతి తెలిసిందే. దీంతో రోహిత్‌ఈ ఫామ్ ప్రత్యర్థి జట్లకు ఆందోళన కలిగిస్తోంది. క్వాలిఫైయర్ 1లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు ఫైనల్‌కు చేరుకోవాలంటే పంజాబ్, ముంబై ఇండియన్స్‌ను ఓడించాల్సి ఉంటుంది. రోహిత్ శర్మ ఈ సీజన్‌లో సాధించిన నాలుగు అర్ధ సెంచరీలలో, రెండు కీలకమైన మ్యాచ్‌లలో వచ్చాయి. చెన్నై సూపర్ కింగ్స్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ పై అతను మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. రాజస్థాన్ రాయల్స్ పై కూడా అర్ధ సెంచరీతో రాణించాడు.రోహిత్ శర్మ ఐపీఎల్ కెరీర్‌లో 7000 పరుగులు, 300 సిక్సర్ల మైలురాళ్లను కూడా ఈ సీజన్‌లో అధిగమించాడు. ఇది అతని అనుభవాన్ని, ఫామ్‌ను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా ప్లేఆఫ్స్ లాంటి ఒత్తిడితో కూడుకున్న మ్యాచ్‌లలో రోహిత్ వంటి అనుభవజ్ఞుడు జట్టుకు ఎంతో అవసరం. గత ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బౌలర్లను చిత్తు చేస్తూ ఆడిన తీరు, పంజాబ్ కింగ్స్‌కు గట్టి హెచ్చరిక అనడంలో ఎలాంటి సందేహం లేదు. పంజాబ్ కింగ్స్ జట్టు క్వాలిఫైయర్ 1 ఓటమి తర్వాత తీవ్ర ఒత్తిడిలో ఉంది. ఆజట్టుకు రోహిత్ శర్మ ప్రస్తుత ఫామ్ మరింత ఆందోళన కలిగిస్తోంది. ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ లైనప్ బలంగా ఉన్నప్పటికీ, రోహిత్ ఇచ్చే శుభారంభం, జట్టుకు భారీ స్కోరు సాధించడంలో, ఛేదించడంలో ఎంతో సహాయపడుతుంది. పంజాబ్ కింగ్స్ తమ బౌలింగ్‌తో రోహిత్‌ను ఎలా కట్టడి చేస్తుందో చూడాలి. ముఖ్యంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం రోహిత్ శర్మకు అంతగా కలిసి రాలేదు. ఈ స్టేడియంలో ఏడు ఇన్నింగ్స్‌లలో 150 పరుగులు మాత్రమే చేశాడు, సగటు 21.42గా ఉంది. ఇది పంజాబ్‌కు కాస్త ఆశాజనకంగా ఉన్నప్పటికీ, రోహిత్ ఒకసారి క్రీజ్‌లో నిలబడితే అతనిని ఆపడం కష్టం.

## గుండెపగిలిన జీటీ అభిమానులు.. ఏడ్చేసిన శుభమన్ గిల్ సోదరి..



**మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో.. గుజరాత్ టైటాన్స్(Gujarat Titans) ఓడిన విషయం తెలిసిందే. 20 రన్స్ తేడాతో ముంబై చేతిలో శుభమన్ గిల్ టీమ్ పరాజయాన్ని చవిచూసింది. 229 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్.. తీవ్రంగా పోరాడింది. ఆ జట్టు ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కానీ ఆ జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. గుజరాత్ ఓటమిని తట్టుకోలేని అభిమానులు స్టేడియంలోనే ఏడ్చేశారు. ఆ లిస్టులో టైటాన్స్ జట్టు కెప్టెన్ శుభమన్ గిల్ సోదరి కూడా ఉన్నారు. ప్రేక్షకుల గ్యాలరీలో ఉన్న ఆమె .. తన సోదరుడి జట్టు ఓడిపోవడంతో నిరాశకు లోనైంది. దీంతో ఆమె భావోద్వేగానికి గురై.. కన్నీళ్లను ఆపుకోలేకపోయింది. పక్కనే ఉన్న మరో వ్యక్తి ఆమెను ఓదార్చే ప్రయత్నం చేశారు. గుజరాత్ జట్టు కోచ్ ఆశిష్ నెహ్రా కుమారుడు కూడా ఓటమి తట్టుకోలేక ఏడ్చేశాడు.ముంబై జట్టు ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. తొలుత రోహిత్‌శర్మ(50 బంతుల్లో 81, 9ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీతో కదంతొక్కగా, బెయిర్‌స్టో(47), సూర్యకుమార్(33), తిలక్‌శర్మ(25) రాణించడంతో 20 ఓవర్లలో 228/5 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/53), సాయికిషోర్(2/42) రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 208/6 స్కోరుకు పరిమితమైంది. సాయి సుదర్శన్(49 బంతుల్లో 80, 10ఫోర్లు, సిక్స్) ఒంటరిపోరాటం చేయగా, సుందర్(48) ఆకట్టుకున్నాడు. బౌల్ట్ (2/56) రెండు వికెట్లు తీయగా, బుమ్రా, గ్లీసన్, సాంట్నర్, అశ్వని ఒక్కో వికెట్ తీశారు

## టీమిండియాలో చోటు లేదన్నారు.. కట్‌చేస్తే.. ఇంగ్లండ్‌లో తుఫాన్ ఇన్నింగ్స్..

**మే 31 (నీలగిరి, ఎక్స్ ప్రెస్):**
భారత టెస్ట్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సర్ఫరాజ్ ఖాన్, ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో తన సత్తాను చాటాడు. ఇండియా 'ఎ' తరపున బరిలోకి దిగిన సర్ఫరాజ్, కేవలం 119 బంతుల్లో 92 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. ఇది అతని రెడ్-బాల్ క్రికెట్ సామర్థ్యాన్ని మరోసారి రుజువు చేసింది ఇటీవలే ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. సర్ఫరాజ్



ఖాన్‌ను పక్కన పెట్టడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ, అతనికి టెస్ట్ జట్టులో స్థానం దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లు లేని సమయంలో, సర్ఫరాజ్ వంటి దూకుడుగా ఆడే ఆటగాడికి అవకాశం లభిస్తుందని చాలా మంది భావించారు.అయితే, సెలెక్టర్లు కరుణ్ నాయర్, సాయి సుదర్శన్‌లకు ప్రాధాన్యతనిచ్చారు. దీనిపై భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పందిస్తూ, కొన్నిసార్లు మంచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, సర్ఫరాజ్ అరంగేట్రంలో సెంచరీ చేసినా, ఆ తర్వాత పరుగులు చేయలేదని, కొన్ని నిర్ణయాలు జట్టు యాజమాన్యం తీసుకుంటుందని అన్నారు. కరుణ్ నాయర్‌కు దేశవాళీ క్రికెట్‌లో అపారమైన అనుభవం ఉందని, ఇంగ్లాండ్ పరిస్థితులపై అతనికి పట్టు ఉందని కూడా అగార్కర్ పేర్కొన్నారు.